జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 13-08-2024 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 98 పేజీలు: 8 వెల : రూ.7



# దువ్వాడ ఇంట్లో... పంచాయితీ

**శ్రీకాకుళంక్రైం/టెక్కలి, ఆగస్టు 12 (వార్త):**
ఎమ్మెల్సీ దువ్వాడ కుటుంబ కథా చిత్రం రచ్చకు పుల్‌స్టాప్ పెట్టేందుకు రెండు వర్గాలు ఒక అడుగు ముందుకువేశారు. ఇటు దువ్వాడ, అటు వాణి కుటుంబ సన్నిహితులు సోమవారం దువ్వాడ ఇంటి వద్దకు చేరుకుని చర్చలు ప్రారంభించారు. ఈ వ్యవహారమంతా రెండో ఇంటిపైనే సాగింది. దువ్వాడ శ్రీనివాస్ సైతం వాణీకి ఏం కావాలో చెబితే.. ఇల్లు తప్పా మిగతావన్నీ ఐదు నిమిషాల్లో తేల్చేస్తానని మీడియాలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఇరు కుటుంబాల బంధువర్గం ఒక్కటై వాణితో చర్చించారు. అయితే ఆమె ఐదు డిమాండ్లు పెట్టినట్టు కుటుంబీకులు తెలిపారు. ఆ డిమాండ్లు ఏంటనేది మాత్రం బయటకు వెల్లడించలేదు. ఆస్తి పంపకాల విషయంలో క్లారిటీ వస్తే దువ్వాడ ఫ్యామిలీ రచ్చకు పూర్తిగా సమసినట్టేననే పలువురు భావిస్తున్నారు.

మాధురిపై కేసు..

లక్ష్మీపురం టోల్‌గేట్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమైన టెక్కలికి చెందిన దివ్వెల మాధురిపై కేసు నమోదు చేసినట్లు కాశీబుగ్గ ఎస్ఐ పారి నాయుడు తెలిపారు. టెక్కలి నుంచి వస్తున్న మాధురి తన కారుతో ఒడిశా రాష్ట్రానికి చెందిన సుంకర సుధాకర్, శైలజ కారును ఢీకొట్టడంతో వారు ఈ ప్రమాదంలో గాయపడిన విషయం విదితమే. సుంకర శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

* చర్చలు ప్రారంభించిన ఇరు పెద్దలు
* ఐదు డిమాండ్లు చేసిన వాణి
* ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లిన తమ్ముడు బాబా

# మాదక ద్రవ్యాల నియంత్రణే... మన లక్ష్యం

* యువతకు అవగాహన తప్పనిసరి
* శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* విద్యార్థులతో ప్రతిజ్ఞ

**శ్రీకాకుళం, ఆగస్టు 12 (వార్త):** మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన తప్పనిసరి, యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా కృషి చేయాలని అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పురషుల డిగ్రీ కళాశాలలో 'నాష' ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిని ప్రగతిని ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత విద్యార్థులపైనే ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు వాడకం వల్ల జీవితాలు నాశనమవుతాయని సమాజంలో గుర్తింపు కోల్పోతారన్నారు. దేశభవిష్యత్తును కుంగదీసే మాదక ద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాల అమ్మకాలు చేస్తున్న వారి సమాచారం తెలియజేయాలని, వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వహించాలన్నారు. ప్రతీ కళాశాలలో మానసిక వైద్యులు అవసరమన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఆహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణ అందరి బాధ్యతని తెలిపారు. శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురువేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ మాట్లాడుతూ "నాష ముక్త భారత్ అభియాన్" కార్యక్రమాన్ని కేంద్ర సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ శాఖ, భారత ప్రభుత్వం వారు మాదక



ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాసన సభ్యులు ముందుగా సంతకాలు చేయగా, అధికారులు, వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు సంతకాల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో ఆర్ఐఓ దుర్గాప్రసాద్, డివిఇఓ తవిట నాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్ సత్యనారాయణ, ఎన్సిసి క్యాప్టెన్ డా.వై.పోలి నాయుడు, డిఎఫ్ఓ ప్రతినిధి నాగేంద్రరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఆర్.శ్రీనివాస్ పాత్రు, ఆర్.వెంకట్రావు, నారాయణ, శ్రీ చైతన్య, తిరుమల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ క్యాండిట్స్ పాల్గొన్నారు.



# కిడ్నాప్.. కలకలం

* పలాసలో బాలుడిని ఎత్తుకెళ్లిన కిడ్నాపర్లు
* అర్ధరాత్రి దాడుల్లో దొరికిన బాలుడు, కిడ్నాపర్లు
* ఇద్దరు మిలటరీ జవానులతో సహా నలుగురి అరెస్ట్

**పలాస, ఆగస్టు 12 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఓ బాలుడిని కొందరు డబ్బు కోసం కిడ్నాప్ చేసి పోలీసులకు దొరికిపోయారు. ఈ ఘటన జంట పట్టణాల్లో కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. పలాస- కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన కె.విశ్వజిత్ (13) బాలుడు ఆదివారం మధ్యాహ్నం నుంచి కనిపించకపోవడంతో కుటుంబీకులు బాలుడి ఫోటో, వివరాలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. కాశీబుగ్గ మండల పరిషత్ కార్యాలయం రోడ్డులో ఈ బాలుడిని ఒకరు బైక్‌పై తీసుకెళ్లడాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అప్రమత్తం కావడంతో నలుగురిని అరెస్టు చేసి ఆ బాలుడిని కాపాడారు. కాగా, డబ్బు కోసం ఈ కిడ్నాప్ చేసినట్టు ఆ నలుగురు పోలీసుల వద్ద వెల్లడించారు. ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న బత్తిన నాగరాజు, ఆయన సోదరుడు బత్తిన లక్ష్మణరావు, మరో ఆర్మీ ఉద్యోగి ఉణుకూరు గుణశేఖర్(చిత్తూరు జిల్లా), రేపల్లె పృథ్వీలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. పృథ్వీ ఇంటి పొరుగునే ఉన్న 8వ తరగతి చదువుతున్న కె.విశ్వజిత్‌ను కిడ్నాప్ చేసి ఆయన తండ్రి నుంచి డబ్బులు గుంజాలని పథకం వేశారు. ఆదివారం విశ్వజిత్ ఇంటి నుంచి బయటకు రాగా పృథ్వీ తన వాహనంపై ఆ బాలుడ్ని ఎక్కించుకుని కిడ్నాప్ చేశారు. బాలుడి వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ కావడంతో తామంతా దొరికిపోతామని వారు భావించారు. కాశీబుగ్గ మండల పరిషత్ కార్యాలయం రోడ్డులో ఓ చీకటి ప్రదేశంలో ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ఆ బాలుడిని విడిచిపెట్టి పరారీ అయ్యారు. అదే సమయంలో రాత్రి గస్తీలో ఉన్న డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు వారి కదలికలపై అనుమానం వచ్చి పట్టుకున్నారు. తమదైన శైలిలో విచారించగా కిడ్నాప్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాలుడ్ని సురక్షితంగా ఇంటికి చేర్చారు. ఆ నలుగురిపై కేసు నమోదు చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## ఊపందుకున్న వ్యవసాయ పనులు

జలుమూరు, ఆగస్టు 12 (వార్త) : జలుమూరు మండలంలోని రైతులతో లైన్స్ షోయింగ్ పద్ధతిలో వరి నాట్లను వేయిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. అక్కురాడ తదితర గ్రామాల్లో శ్రీవరి సాగు విధానం కూడా చేపట్టారన్నారు. లైన్స్ షోయింగ్ పద్ధతిలో సాగు చేయడంతో పంటకు గాలి, వెలుతురు బాగా తగులుతాయన్నారు. దీంతో పంటలో పురుగు చేరకుండా ఉంటుందని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించండి

■ ఐటీడీఏ పీవో టి.రాహుల్ కుమార్‌రెడ్డికి ఆదివాసీ వికాస పరిషత్ ప్రతినిధుల వినతి



మందస, ఆగస్టు 12(వార్త ): మందస మండలంలోని వివిధ గిరిజన సమస్యల పరిష్కరించాలని ఆదివాసీ వికాస పరిషత్ ప్రతినిధులు ఐటీడీఏ పీవో టి.రాహుల్ కుమార్‌రెడ్డిని కోరారు. సోమవారం వారు చీపి పంచాయతీలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాలను అందజేశారు. మందస మండలానికి మంజూరై, నిర్మాణ దశలో ఉన్న గిరిజన భవనానికి నిధులు మంజూరు చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని, ప్రతి గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వలంటీర్లను నియమించాలని, కొండలోగాం పంచాయతీ పట్టులోగాం గ్రామంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. చీపి నుంచి బుడంబో వరకు గల తారు రోడ్డు బాగు చేయాలని, నర్సింగపురం పంచాయతీ బాతువురం నుంచి గంద్రుగాం వరకు గ్రావెల్‌రోడ్డు నిర్మించాలని విన్నవించారు. నువాగాం రెవెన్యూ విలేజ్‌లోని సర్వేనెం. 60లో గిరిజనులు సాగుచేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలని, కొండలోగాం గ్రామ పంచాయతీ పరిధిలో గిరిజనులు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములను గిరిజనేతరులు ఆక్రమించి పట్టాలు తయారు చేసుకుని, బెదిరింపులకు దిగుతున్నారని, వీటిని ఆపు వేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గిరిజనులు సాగు చేసిన కొండపోడుకు పట్టాలు మంజూరు చేయాలని, పలాస నియోజకవర్గంలో గిరిజన కళాశాల ఏర్పాటు చేయాలని, చీపి పంచాయతీ బెత్తుకోలు గ్రామానికి ఫారెస్టు అధికారుల నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు. చీపి నుంచి బుడంబో వరకు వరకు వెళ్లే మార్గమధ్యంలోని వంతెనల నిర్మాణం పూర్తి చేయాలని, విద్యుదాఘాతానికి గురై ఇటీవల మరణించిన సవర కామేష్ కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని, మందస మండలంలో మంజూరు చేసిన 10సెంట్ల స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ వికాసపరిషత్ అధ్యక్షుడు సవర జగన్, సభ్యులు సోమేష్, కుమారస్వామి, పూర్ణచంద్ర, దన్ను, ధర్మారావు, టీడీపీ సభ్యులు శంకర్, శివ పాల్గొన్నారు.

## పరిష్కారానికి కృషి : పీవో



మందస, ఆగస్టు 12 (వార్త):గిరిజన సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్టు ఐటీడీఏ సీతంపేట ప్రాజెక్టు అధికారి టి.రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. చీపి పంచాయతీలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా 138 మంది గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలను అందజేశారు. ప్రధానంగా భూసమస్యలు, ఇళ్ల పట్టాలు, గ్రామాలకు రహదారులు, మంచినీటి సౌకర్యం, ట్రైకార్ రుణాలపై గిరిజనులు దరఖాస్తులందించారు. అనంతరం చీపి ఆశ్రమ పాఠశాల, గిరిజన యువత శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరక్టర్ అన్నదొర, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఏటీడబ్ల్యువో మేడిద శ్రీనివాసరావు, జీసీసీ మేనేజర్ నర్సింహులు, డీటీ మద్దిల కృష్ణమూర్తి, ఎంపీడీవో అరసాడ రఘుపతిరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ప్రసన్నకుమార్, హౌసింగ్ ఏఈ గార రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే విజ్ఞానం




మెళియాపుట్టి, ఆగస్టు 12 (వార్త): పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం పెంపొందించుకోవచ్చని పలువురు వక్తలు అన్నారు. గ్రంథాలయ శాస్త్రపిత ఎస్ఆర్ రంగనాథన్ జయంత్యు త్సవాని పురస్కరించుకుని గ్రంథపాలకుల దినోత్సవాన్ని లైబ్రేరియన్ కాలరాజు, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ వారి నేతృత్వంలో సోమవారం పాతపట్నంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారు. పాఠకుడికి అవసర మైన పుస్తకాలు అందించడంలో గ్రంథ పాలకుని పాత్ర కీలకమన్నారు. అనంతరం వివిధ శాఖ గ్రంథాలయాల్లో ఉన్న గ్రంథ పాలకులకు సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజు, శంకరరావు, కిరణ్మయి కాలేజీ అధి నేత తిరుపతిరావుమాస్టారు, డాక్టర్ జి.వేణుగోపాలరావు, చంద్రభూషణ మాస్టారు, విశ్రాంతి ఎంపీడీవో ఎస్.చిరంజీవి, రామరాజు మాస్టారు, బ్యాంక్ విశ్రాంత పీవో బాబూరావు, టీడీపీ సభ్యులు ఎస్.సతీష్, రామారావు, పలువురు ఉపాధ్యాయులు, యోగా టీచర్స్, నియోజక వర్గ పరిధిలోని గ్రంథ పాలకులు, ప్రజలు పాల్గొన్నారు.



## శరవేగంగా ఈ క్రాప్ నమోదు



పోలాకి, ఆగస్టు 12 (వార్త): పోలాకి మండలంలో ఖరీఫ్ సీజన్లకు సంబంధించి పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారి చిరంజీవి చెప్పారు. గడువు 3 రోజులే ఉండడంతో ముమ్మరంగా రైతుల వద్దకు వెళ్లి పంట నమోదు చేస్తున్నామన్నారు. స్థానిక మండలంలో సుమారు 22 వేల ఎకరాలలో వరిసాగు చేపడుతున్నారన్నారు. 24 రైతు సేవా కేంద్రాల ద్వారా వ్యవసాయ సహాయ అధికారులు పంట నమోదులో నిమగ్నమయ్యారన్నారు.

# 'ఉన్నత విద్యా ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం'






పోలాకి, ఆగస్టు 12(వార్త): పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉన్నత విద్యా ప్రమాణాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి అన్నారు. పోలాకి మండలం అంపలాంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్లోబల్, ఐఎన్‌సీ కంపెనీ ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. తొలుత ఆయన నందిగాం గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయుల సంఖ్య పెంచాల్సి ఉందన్నారు. ఈ సమస్యని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించిందన్నారు. అంపలాం పంచాయతీలో తాగునీటి పరిష్కరించేందుకు అధికారులతో తక్షణమే మాట్లాడతానని హామీ ఇచ్చారు. నందిగాం గ్రామ స్మశానానికి సరైన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంపలాంలో పాఠశాల, సచివాలయం స్థలదాత సదాశివుని చంద్రశేఖరరావు, వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసిన పొట్నూరు వరప్రసాద్ ని ఆయన అభినందించారు.

కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ డోల జగన్, టీడీపీ మండల అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, నల్లన వెంకునాయుడు, సూరపు నారాయణదాసు, ఉప్పాడ అప్పలరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 'బకాయిలపై దృష్టి సారించండి'

నరసన్నపేట, ఆగస్టు 12 (వార్త): నరసన్నపేట పంచాయతీలో పేరుకుపోయిన మొండి బకాయిలను తక్షణమే వసూలు చేయాలని పంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ శంకరరావు, ఉప సర్పంచ్ కృష్ణబాబు, వార్డు సభ్యులు మాట్లాడుతూ.. పంచాయతీకి ఆదాయాలు ఉన్నప్పటికీ బకాయిలు ఉండడం దురదృష్టకరమన్నారు. దీనిపై దృష్టి సారించి బకాయిదారులకు నోటీసులు జారీ చేసి వసూలు చేయాలని తీర్మానించారు.

# డ్రగ్స్ వినియోగిస్తే జీవితాలు నాశనం

మందస, ఆగస్టు 12 (వార్త): డ్రగ్స్ వినియోగిస్తే జీవితాలు నాశనమవుతాయని ఆదిత్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ బొంగి ప్రవీణ్ అన్నారు. మందస మండలంలోని బాలిగాం గ్రామం వద్ద గల ఆదిత్య విద్యాసంస్థల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో జరిగే నష్టాలను వివరించారు. ఇవి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సమాజం కూడా చెడుదారి పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్, మత్తుకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత, కుటుంబ పరంగా బాగు పడాలన్నారు. విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న దశలో.. ఏమీ తెలియని వయస్సులో డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని, దీంతో వారి భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వినియోగించబోమని, దూరంగా ఉంటామని.. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బమ్మిడి మోహనరావు, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం అధికారులు జి.సోమేశ్వరరావు, ఎం.రవి శంకర్, బి.కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో నరసన్నపేట సత్తా




నరసన్నపేట, ఆగస్టు 12 (వార్త): శ్రీకాకుళంలో ఈనెల 11న జరిగిన అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ పోటీ నరసన్నపేటకు చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటారు. వీరిని నరసన్నపేట వీర హనుమాన్ వ్యాయామశాల కోచ్ అప్పలరామయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ క్రీడాకారులు ఎనిమిది పతకాలు గెలుచుకున్నారని తెలిపారు. వీటిలో మూడు బంగారు, నాలుగు వెండి, ఒక కాంస్య పతాకం ఉన్నాయన్నారు.

## పాఠశాలల వివరాలు తెలియజేయండి

జలుమూరు, ఆగస్టు 12 (వార్త): సర్దుబాటుపై మండల విద్యాశాఖ అధికారులు మాధవరావు, ప్రసాదరావు సోమవారం ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు.. ఉపాధ్యాయ వివరాలు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల వివరాలు వెంటనే ఇవ్వాలని ఆదేశించారు.

## జేబీటీ విద్యార్థుల ర్యాలీ



సారవకోట, ఆగస్టు 12 (వార్త): స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని కోరుతూ సారవకోట మండలం అవలింగి గ్రామానికి చెందిన జేబీటీ పాఠశాల విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బుడితి, అవలింగి, చీడిపుడి గ్రామాల మీదుగా సాగింది. ఈసందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు జోగుమహంతి మోహన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

## నేత్ర చికిత్సలకు 22 మంది ఎంపిక

సారవకోట, ఆగస్టు 12 (వార్త): జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బొంగు దొరబాబు సమక్షంలో సోమవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు 55 మందికి పరీక్షలు నిర్వహించగా 22 మంది కంటి చికిత్సకు ఎంపికయ్యారని శంకర్ ఫౌండేషన్ వైద్యాధికారిని రుచిత తెలిపారు. వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## జయలక్ష్మికి అంజలి ఘటించిన కూన



ఆమదాలవలస, ఆగస్టు12 (వార్త) : ఆమదాలవలస మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత తల్లి బగాది జయలక్ష్మి మృతదేహానికి ఎమ్మెల్యే కూన రవి కుమార్ అంజలి ఘటించారు. ఆమె అనారోగ్యంతో భీమిలిలో ఆదివారం మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇఆమె కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఉపాధ్యాయుల నిరసన

ఆమదాలవలస, ఆగస్టు12(వార్త) : జీవో నెంబర్ 117 ను రద్దు చేసి, పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం వారు మండల వనరుల కేంద్రం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి గడ్డాపు రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. జీవో నెంబరు 53ను పునరుద్ధరణ చేపట్టి పని సర్దుబాటు చేయాలని కోరారు. పని సర్దుబాటుకు ముందుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ, ఎస్టీయూ, టీఎన్‌యూఎస్ తదితర ఉపాధ్యాయ సంఘాల వారు పాల్గొన్నారు.




# 'శ్రీకూర్మం అభివృద్ధికి కట్టుబడి ఉన్నా'



గార, ఆగస్టు 12 (వార్త): ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీకూర్మనాథ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. గార మండలంలోని శ్రీకూర్మం ఆలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకూర్మం.. అధికారుల నిర్లక్ష్యానికి గురై కునారిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూర్మావతార రూపంలో మహావిష్ణువును చూసేందుకు వచ్చే భక్తులకు.. పెచ్చులూడుతున్న గోడలు, నాచుపట్టిన శ్వేత పుష్కరిణి, నిరుపయోగంగా మారిన ధర్మ సత్రం స్వాగతం పలుకుతున్నాయని వాపోయారు. పుణ్యక్షేత్రాన్ని ఆధునికీకరించేందుకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుతో చర్చిస్తానని తెలిపారు. అనంతరం శ్వేత పుష్కరిణిని పరిశీలించి నాచు తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి నిజరూప చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ ఈవోతో మాట్లాడుతూ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం, ఇతర అభివృద్ధి పనులు, నిరంతర కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పుష్కంఘాట్ల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి



మందస, ఆగస్టు, 12 (వార్త): ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యాయుల పని సర్దుబాటును వ్యతిరేకిస్తూ విద్యాశాఖాధికారులు ఎం.లక్మణరావు, ఎం.భాస్కరరావు మందస మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య తరపున వినతిపత్రం అందించారు. ఈనెల 9న నిర్వహించిన సమావేశంలో సమస్యలు గురించి ప్రస్తావించినప్పటికీ, పరిగణనలోకి తీసుకోకుండా ఉపాధ్యాయుల సీనియార్టీ అనే ఒక చిన్న డిమాండ్ మాత్రమే పరిగణనలోకి తీసుకుని, జీవో 117, 128 ఆధారంగా పని సర్దుబాటు చేస్తున్నారన్నాని వాపోయారు. పని సర్దుబాటు ప్రక్రియకు పలు అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా వారు కోరారు. 2020లో విడుదల చేసిన జీవో 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని, పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్‌కు అంగీకార అవకాశం కల్పించాలని, సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్ను పరిగణనలోకి తీసుకోవాలని, పని సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని కోరారు. పని సర్దుబాటు చేయునప్పుడు ఉపాధ్యాయని స్వంత మేనేజ్మెంట్లో గల ఖాళీలను భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్లలో నియమించాలని డిమాండ్ చేశారు. 70శాతం పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను , ఏప్రిల్ 30లోపు పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులను పని సర్దుబాటు నుంచి మినహాయించాలిలని కోరారు. వీరి పోస్టు అదనంగా ఉండాలని, ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్‌పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని, 6,5 నుంచి 10తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, 2వ పీఎస్ పోస్టులను కేటాయించాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జీవో 60 మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలని విన్నవించారు. సర్దుబాటు ప్రక్రియను మండల స్థాయిలో మాన్యువల్‌గా నిర్వహించాలని, అవసరాన్ని బట్టి మాత్రమే మిగులు నిర్ణయించి సర్దుబాటు ప్రక్రియ చేయాలని, ప్రాధాన్యత కేటగిరీ క్రింద బదిలీ పొందిన వారికి డివిజన్ స్థాయి సర్దుబాటు నుంచి మినహాయింపునివ్వాలన్నారు. స్టడీ లీవ్, మెటర్నటీ లీవు తదితర దీర్ఘకాల సెలవులో ఉన్న ఉపాధ్యాయులు ఉన్న చోట పని సర్దుబాటు నుంచి మినహాయింపునివ్వాలని, పార్లర్ పాఠశాలల్లో ఉర్దూ, తెలుగు తదితర పోస్టులను వర్క్ అడ్జస్ట్మెంట్ మినహాయించాలని, విద్యార్థుల సంఖ్య ఆధారంగా మాత్రమే ఎస్ఏ (పీఈ), పీఈటీలను అదే మండలంలో పని సర్దుబాటు చేయాలని, ప్లస్‌టూ, సీబీఎస్ఈ పాఠశాలల్లో పని సర్దుబాటును నిలుపుదల చేయాలని కోరారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ప్రక్రియను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మందస మండల ఫ్యాప్టో నాయకులు గుంట కోదండరావు, రాజాన పంమేశ్వరరావు, దాసరి ఈశ్వరరావు, జగదీష్ బడిత్య, నల్ల ఢిల్లీ, ప్రభాకర్ పట్నాయక్, బి.బైరాగి, జి.లోహిదాస్యుడు, కృష్ణ చంద్రమహంతి, శంకర్ మహరణ, సంపతిరావు రామచంద్ర, దూగాన మాధవ రావు, సత్యానంద బెహరా పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు విడుదల చేయాలి

**-కలెక్టర్‌ను కోరిన చింతాడ-**

ఆమదాలవలస ఆగస్టు, 12 (వార్త): రైతులకు సాగునీరు విడుదల చేయాలని కలెక్టర్ స్వప్నిల్‌దినకర్‌ను వైసీపీ ప్రచార కమిటీ చైర్మన్ చింతాడ రవికుమార్ కోరారు. నారాయణపురం ఆయకట్టు పరిధిలోని రైతులు, వైసీపీ నాయకులతో కలసి సోమవారం ఆయన కలెక్టర్ గ్రీవెన్సుకు వెళ్లి విన్నవించారు. ప్రతి సంవత్సరం జులైలో ఆయకట్టుకు అధికారులు సాగునీరు విడుదల చేసేవారని, తద్వారా రైతులు ఖరీఫ్ సాగుకు వరి నాట్లు వేయడం పూర్తయ్యేదన్నారు. ఈ ఏడాది మరమ్మతుల పేరుతో సాగు నీరు విడుదల చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఈరోజు వరకు నాట్లు వేయలేక వెదజల్లిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యంగా నాట్లు వేయడంతో ఖరీఫ్ పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాలువ మరమ్మతులు చేస్తున్న కాంట్రాక్టర్ కాలువలో గుర్రపు డెక్కను తొలగించి బయటకు వేయకుండా, కాలువ ఒడ్డునే లోపలి భాగంలో పడేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆ గుర్రపు డెక్క వ్యర్థం మొత్తం కాలువలోనే ప్రవహించి చిన్న కాలువలకు వెళ్లే మార్గాలు, కల్వర్టులలో ఇరుక్కుపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడే అవకాశం ఉందని వాపోయారు. కలెక్టర్ వెంటనే స్పందించి, ఇరిగేషన్ ఇంజనీర్‌ని పిలిపించి, తక్షణమే నిధులు నిలుపుదల చేయాలని, ఈ ఖరీఫ్‌కు వెంటనే నీటిని



విడుదల చేయాలని ఆదేశాలు ఇచ్చారని రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో పొందూరు మండల రైతులు, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జీవో నెంబర్ 117 రద్దు చేయాలి

**పలాస, ఆగస్టు12 (వార్త):** జీవో నెంబర్ 117 తక్షణమే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పలాస ఎంఆర్సి కేంద్రం వద్ద ఎంఈఓలు సిహెచ్ శ్రీని వాసరావు, చెరుకుపల్లి సత్యంకు వినతిపత్రం అంద జేశారు. అంతకుముందు ఎంఈఓ సిహెచ్ శ్రీనివాసరావు నిర్వహించిన ఉపాధ్యాయ పని సర్దుబాటు కార్యక్రమాన్ని ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. దీంతో పని సర్దుబాటు కార్యక్రమం వాయిదా పడింది. అనంతరం ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ పాఠ శాల విద్యాశాఖాధికారులు తలపెట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు కార్యక్రమం జీవో నెంబర్ 53 ప్రాప్తికి చెయ్యాలని, ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం సిని యార్టీని మాత్రమే పరిగణలోకి తీసుకుని జీవో నెంబర్ 117, 128 ప్రాప్తికి ఉపాధ్యాయుల పని సర్దుబాటు చెయ్య డాన్ని తప్పుబట్టారు. వినతి పత్రం అందజేస్తున్న వారిలో పలాస మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఈ. సిద్దేశ్వరరావు, యుటిఎఫ్ పూర్వపు జిల్లా కార్యదర్శి కె.రమేష్ , ఎపిటిఎఫ్ నాయకులు రామన్న నాయుడు, ఎపిటిఎఫ్ ప్రసాదరావు, పిఆర్టియు నాయకులు కిషోర్ కుమార్ పాత్రో పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో.. అలసత్వం వహిస్తే సహించను

* స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* మీకోసంకు 259 అర్జీలు

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 12(వార్త):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం)లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని, అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్తో పాటు జాయింట్ కలెక్టర్ ఫర్మాన అహమ్మద్ ఖాన్ జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, జిల్లా పరిషత్ సిఇఓ వెంకటేశ్వర రావు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.





పిజిఆర్ఎస్ (మీ కోసం) నిర్వహణ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా, మండల కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమం అధికారుల సమక్షంలో నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించారు. మీకోసం కార్యక్రమంలో 259 అర్జీలు స్వీకరించారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, వివిధ శాఖల. జిల్లా అధికారులు. సంతకాలు చేశారు. కార్యక్రమంలో కేఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, డ్వామా పీడీ చిట్టి రాజు, ఎస్ఇ కార్పొరేష్ ఈడీ గడేమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం: ఎస్పీ

**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 12 (వార్త):** ప్రజా ఫిర్యాదులకు పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామని ఎస్పీ కేవీ మహేశ్వర్రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి 50 వినతులు స్వీకరించారు. వారితో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్వయంగా వృద్దులు, వికలాంగుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. పౌర సంబంధాలపై 12, కుటుంబ తగాదాలపై 2, మోసపూరితమైన 1, పాత ఫిర్యాదులు 11, ఇతరత్రా అంశాలపై 24 ఫిర్యాదులను స్వీకరించారు.

## రైతులకు న్యాయం చేయాలి

**పలాస, ఆగస్టు 12 (వార్త):** రామకృష్ణపురం ఉజ్జిడిమెట్ట సమీపంలో ఉన్న భూములను రైతులకు పంపిణీ చేసి న్యాయం చేయాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో సోమవారం బాధిత రైతులతో కలిసి వామపక్ష రైతు సంఘాల నాయకులు పలాస ఆర్డీవో భరత్ నాయక్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.గణపతి, చాపర వేణుగోపాల్, మద్దిల రామారావు, కుత్తుం వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఉజ్జిడి మెట్టకు ఆనుకొని ఉన్న భూములను కొంత మంది ఆక్రమించేందుకు ప్రయత్నం చేశారని, ఆందోళన చేసి కాపాడుకున్న భూములకు పూర్తి హక్కు స్వాధీన పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాది క్రితం రైతుల భూములను సర్వే చేసి హక్కు పత్రాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఆర్డీవో భరత్ నాయక్ స్పందిస్తూ రైతుల వివరాలు, పట్టాలు, భూ హక్కు పత్రాలను తమకు అందజేస్తే రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేస్తున్న వారిలో గౌరకల బాలకృష్ణ, దమయంతి, లక్ష్మమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.



### వయనాడ్ బాధితుల కోసం
## విరాళాల సేకరణ

**పలాస, ఆగస్టు 12 (వార్త):** పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో సిఐటియు, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కేరళ వరద బాధితుల సహాయనిధికి విరాళాలను సేకరించారు. ఇటీవల కేరళలో సంభవించిన వర్షాలకు వయనాడ్ జిల్లా అతలాకుతలం కావడంతో వందలాది మంది మృత్యువాత పడ్డారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందులో భాగంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో రూ.5484 విరాళం సేకరించారు. సేకరించిన మొత్తాన్ని కేరళ ప్రభుత్వం రిలీఫ్ ఫండ్ కు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్.గణపతి, రైతు సంఘం నాయకులు టి.అజయ్ కుమార్, కార్యకర్తలు బి.ప్రసాదరావు, ఎన్.ఢిల్లేశ్వరి, జె.భాగ్యలక్ష్మి, యం.లావణ్య, జి.జ్యోతి, వి.రజని, బి.సునీత పాల్గొన్నారు.




## ఆడ, మగ లింగబేధం ఉండకూడదు

* రెవెన్యూ డివిజినల్ అధికారి రంగయ్య

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు12 (వార్త):** సమాజంలో ఆడ, మగ అనే లింగబేధం ఉండరాదని రెవెన్యూ డివిజినల్ అధికారి సి.హెచ్. రంగయ్య అన్నారు. సోమవారం శ్రీకాకుళం ఆర్.డి.ఓ ఛాంబర్లో లింగ నిష్పత్తి, లింగ నిర్ధారణ (పి.సి.పి.ఎన్.డి.టి) చట్టం అమలుపై సబ్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం రెవెన్యూ డివిజి నల్ అధికారి అధ్యక్షతన జరిగింది. రెవెన్యూ డివిజినల్ అధికారి మాట్లాడుతూ కేంద్రాలలో సీసీ కెమెరాల పనితీరు పర్యవేక్షించాలని, ఆన్లైన్లో అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బాల బాలికలు ఇద్దరూ సమానమే అని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కానింగ్ కేంద్రాలు లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించి బహిర్గతం చేస్తున్న వారిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిఒక్కరిలో అవగాహన కల్పించాలని అందునిమిత్తం విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఉప వైద్య ఆరోగ్య అధికారి డా.టి.శ్రీకాంత్, జి.జి.హెచ్ డా.విద్యాసాగర్, గైనకాలజిస్ట్ డా.స్వర్ణలత, రేడియాలాజిస్ట్ డా.రాజేష్ కుమార్ ప్రధాన, డా.సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, డి.పి.ఎమ్ సురేష్ కుమార్, స్వీప్ ఎన్.జి.ఓ కె రమణమూర్తి, అడ్వకేట్ ఆర్.శ్రీనివాస్, పి సి పి ఎన్ డి టి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఏనుగుల సమస్య పరిష్కారానికి కృషి



**భామిని, ఆగస్టు 12 (వార్త):** భామిని మండలం పరిధిలో గత రెండు సంవత్సరాలుగా ఏనుగులు సంచరిస్తూ రైతులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలుగజేస్తున్నాయని త్వరలో ఈ సమస్యకు ఒక పరిష్కారం దొరుకుతుందని జనసేన పార్టీ భామిని మండల ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జనావాసాల వద్దకు ఏనుగులు రాకుండా పవన్ కళ్యాణ్ కుంకీ ఏనుగులను తెప్పించే ప్రయత్నం చేశారన్నారు. వాటి ద్వారా ఏనుగులను అడవిలోకి వదిలేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.




### ఎయిడ్స్‌పై అవగాహన కోసమే

## 'మీకు తెలుసా'

* రెండు నెలలపాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు12 (వార్త):** హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే ఇతర అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలలపాటు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (నేకో) నేతృత్వంలో 'మీకు తెలుసా' పేరిట 'ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్' కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌తో కలసి సోమవారం ఉదయం జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రముఖులు, విద్యావేత్తలు, ఉద్యోగులు, కమ్యూనిటీ ఛాంపియన్లు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి మాట్లాడుతూ జనాభాలో హెచ్ఐవి, సుఖ వ్యాధులు(ఎస్టీఐ) గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించడానికీ, సురక్షిత పద్ధతులు, హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా అవగాహనా కార్యక్రమాల్ని నిర్వహిస్తామని వివరించారు. హెచ్ఐవి అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. ఒక వేళ హెచ్ఐవి పాజిటివ్ అని బయటపడితే ఎఆర్‌టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్ఐవి ఎలా సోకుతుంది, ఎలా నివారించవచ్చు? వ్యాధి సోకినా వారి పట్ల ప్రేమతో కలసి మెలసి ఎలా జీవించాలనే విషయాల్ని తెలియజేస్తామని, గ్రామాధికారులు, విద్యార్థులు ఆరోగ్య కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొంటారని, కళా ప్రదర్శనలు నిర్వహిస్తామని, సామాజిక మాధ్యమాలద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా అవగాహన కల్పిస్తామని, పట్టణాలలోని అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తారని ఆమె వివరించారు. కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సహకారం అవసరమని ఆమె కోరారు.

## పంట పొలాలకు నీరందించాలని వినతి

**ఎచ్చెర్ల, ఆగస్టు 12 (వార్త):** నారాయణపురం కుడి కాలువ నీటిని ఆయకట్టుకు అందించాలని ఎచ్చెర్ల వైసీపీ నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ జడ్పీటీసీ సనపల నారాయణరావు, మాజీ ఎంపీ బల్లాడ జనార్ధనరావు, మాజీ ఎంపీటీసీ సీపాన ఎర్రంనాయుడు, వైసీపీ నేత జరుగళ్ల శంకరరావు, నక్క కృష్ణమూర్తి, అల్లు సూర్యనారాయణ, నేతింటి నీలం అప్పుడు, బొగ్గు రాజారావు, బొడ్డేపల్లి సుధాకర్ తదితరులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మండల గ్రామ సర్పంచులు సూర అప్పారావు, కొత్తకోట పూర్ణచంద్రరావు, కృష్ణారావు, గుండా రవి, ఇబ్రహీంబాద్ రైతులు చింతాడ శ్యామలరావు, కిల్లి నారాయణస్వామి, సనపల పోలినాయుడు, శనపల ఉమామహేశ్వరరావు, పూజారి తవిటి నాయుడుపాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

**ఎల్ఎన్‌పేట, ఆగస్టు 12 (వార్త):** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లయన్. డా.ఎం.కె.మిశ్రో అన్నారు. ఎల్ఎన్‌పేట ప్రాథమిక పాఠశాలలో డ్రగ్స్ రహిత భారత్ కార్యక్రమంపై అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిశ్రో మాస్టారు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలను వినియోగిస్తూ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






### ఆదివాసీల భూముల జోలికి..

# వస్తే వదిలిపెట్టం

* ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి * నగరంలో కదం తొక్కిన ఆదివాసీలు
* జడ్పీ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ * కలెక్టర్‌కు వినతిపత్రం

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 12 (వార్త):** మాకివలస ఆదివాసీల భూమి జోలికి వస్తే సహించబోమని, ఎంతవరకైనా పోరాడుదామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి తెలిపారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఏడు రోడ్ల జంక్షన్ నుండి జిల్లా పరిషత్ వరకు ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించారు. జలుమూరు మండలం ఎస్టీ మాకివలస (డి) నుంచి పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలివచ్చారు. తరతరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న భూములపై ఊణ సత్యనారాయణ గుప్త దౌర్జన్యం నశించాలని, పట్టాల మంజూరు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వాబ యోగి మాట్లాడుతూ ఆదివాసీలపై ఊణ సత్యనారాయణ గుప్త కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. ఆదివాసీలకు ఏం జరిగినా పూర్తి బాధ్యత కూర్మ గ్రామ స్వాములు, ఊణ సత్యనారాయణ అని విమర్శించారు. జిల్లావ్యాప్తంగా ఆదివాసీలకు అండగా నిలబడి మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం మీద నమ్మకం ఉందని రెవెన్యూ యంత్రాంగం ఆదివాసీలకు న్యాయం



చేయాలని కోరారు. ఎస్టీ మాకివలస ఆదివాసి గ్రామం ఏర్పడిన దగ్గర నుండి నాలుగు తరాలుగా ఆదివాసులు సాగు చేసుకొని పంటల పండిస్తూ జీవిస్తున్న భూములపైకి సత్యనారాయణ గుప్తా అనే భూస్వామి రికార్డులో యస్ఎల్ఆర్‌లో మా పేర్లు ఉన్నాయని భూమి మాదే అని దాడులకు పాల్పడుతున్నాడన్నారు. సీబీసీఐడీతో విచారణ చేయించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలభారత్ రైతుపల్లి సంఘం రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు, జమ్మయ్య, భాస్కర్, సవర వెంకటేష్, ఎస్టీ మాకివలస గ్రామం పెద్దలు ఉత్తరయ్య, పాపారావు, ప్రసాద్, భాగ్య, అదేమ్మ, సూరపు నాయుడు, కళ్యాణి, హరీష్, మహిళలు పాల్గొన్నారు.

### కనుల పండువగా ..

## శ్రీవారి రథోత్సవం



**హిరమండలం, ఆగస్టు 12 (వార్త):** తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తుల రథోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు దొడ్ల చెంచులక్ష్మి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను పెద్దకోరాడ గణపతి దేవాలయం నుంచి మొదలుకుని పెద్దకోరాడ, చిన్నకోరాడ, అంబేద్కర్‌నగర్, మైత్రీ కాలనీ, అలికాం – బత్తిలి ప్రధాన రహదారిలో ఉత్సవమూర్తులను ఊరేగించారు. జైరాం..జై రాం రాం అంటూ నామ సంకీర్తనలతో మండల కేంద్రం హోరెత్తింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రథోత్సవం నిర్వహిస్తారని, ఇందులో భాగంగా హిరమండలంలో నిర్వహించారని ఆమె తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## గురుకులంలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పాతపట్నం, ఆగస్టు 12 (వార్త):** పాతపట్నంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయంలో మిగుల సీట్లు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి.అర్చన తెలిపారు. ఎస్సీ కేటగిరిలో 5వ తరగతిలో 23 సీట్లు, 6వ తరగతిలో 16 సీట్లు, 7తరగతిలో 1 సీటు, 9వ తరగతిలో 2 సీట్లు, ఖాళీగా ఉందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఎస్సీ క్యాటగిరిలో 7 సీట్లు, బైపీసీలో 1 సీట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. సీట్లు కావలసినవారు ఈనెల 14న ఉదయం 10 గంటలకు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో గురుకులంలో హాజరుకావాలని సూచించారు. సీట్లకు మించి అధికంగా విద్యార్థులు హాజరైతే పరీక్షా విధానాన్ని బట్టి సీట్లు కేటాయిస్తామని ఆమె తెలిపారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల
## ఏర్పాట్ల పరిశీలన



**శ్రీకాకుళం, ఆగస్టు 12 (వార్త):** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సోమవారం స్థానిక ప్రభుత్వం బాలుర డిగ్రీ కళాశాల మైదానంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. ప్రజా ప్రతి నిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం చేపట్టాలని, ఆకర్షణీయంగా ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మైదానం అంతా పరిశుభ్రంగా సిద్ధం చేయాలన్నారు. ప్రజలందరూ వేడుకలను వీక్షించే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లులను సిద్ధం చేయాలన్నారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్, డి.ఎస్.పి.శేషాద్రి నాయుడు రెవిన్యూ డివిజనల్ అధికారులు సి.హెచ్ రంగయ్య, నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు, ఆర్ అండ్ బి ఎస్సీ జాన్ సుధాకర్, శ్రీకాకుళం తహసిల్దార్ గణపతిరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏవోబీలో వాహన తనిఖీలు



**మందస, ఆగస్టు 12(వార్త):** ఆంధ్రా-ఒడిశా దారిలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు పలు వాహనాలను తనిఖీ చేశారు. మందస మండలంలోని గంద్రుగాం జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఒడిశాలోని బరంపురం-పర్లాకిమిడిలతో పాటు స్థానికంగా ప్రయాణించే ద్విచక్ర వాహనాలను కూడా తనిఖీ చేశారు. నాటుసారా, గంజాయి, మాదక ద్రవ్యాలు అక్రమ మద్యం నివారణకు ఎస్ఈబీ సీఐ ఆర్.జైభీమ్ ఆధ్వర్యంలో ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గొప్పిలి మీదుగా కూడా అక్రమ రవాణా జరిగే అవకాశం ఉండడంతో ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు సీఐ జైభీం చెప్పారు. నాటుసారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్ఈబీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

### దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి
## కృషి చేస్తా
### బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు



**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 12 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం శ్రీకాకుళం నగరంలో జిల్లాకు చెందిన వివిధ దివ్యాంగ సంక్షేమ సంఘాల నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో దివ్యాంగుల కోసం జిల్లా కేంద్రంలో ఒక కమ్యూనిటీ భవనం నిర్మించాలని సంఘం నాయకులు కోరారు. నకిలీ వైకల్య సర్టిఫికేట్లపై విచారణ వేగవంతం చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ నిర్వహించే ప్రతి కార్యక్రమం వివరాలను, ముందుగా వికలాంగుల సంఘాల నాయకులకు తెలియజేయాలని కోరారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల సమాచారాన్ని దివ్యాంగ సంఘాల ప్రతినిధులకు అందజేయాలన్నారు. జిల్లా దివ్యాంగుల అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి, సక్షమ్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి భాస్కర రావు, సక్షమ్ జిల్లా కన్వీనర్, దివ్యాంగు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, డా.ఎంకె. మిశ్రో, సక్షమ్ జిల్లా కార్యదర్శి చింతు గణపతి, సక్షమ్ జిల్లా ఉపాధ్యక్షురాలు కళ్లేపల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు గురుగుబిల్లి రమణమూర్తి, సోషల్ వర్కర్ అడపా అప్పలనాయుడు, దివ్యాంగుల సంఘం సభ్యురాలు పులిగోత్ర మాధవి పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్యశిబిరం

**హిరమండలం, ఆగస్టు 12 (వార్త):** మండల కేంద్రంలోని సత్య ఐ కేర్,హెల్పింగ్ హ్యాండ్స్ అసోషియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ సాంకేతికులు ధర్మాన కామేష్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జెమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో నేత్ర వైద్యశిబిరంతో పాటు గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన వైద్యసేవలు అందజేయటం జరుగుతుందన్నారు.శిబిరాన్ని ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు.



## సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి
### బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ శరత్ కుమార్

**మెళియాపుట్టి, ఆగస్టు 12 (వార్త):** మండలంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి కృషి చేయాలని బీజేపీ పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జి సలాన శరత్ కుమార్ కోరారు. మెళియాపుట్టి మండల నూతన తహసీల్దార్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నందిగాం హనుమంతరావుకు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం బీజేపీ నాయకులతో కలిశారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, జిల్లా కన్వీనర్ ఎన్. రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు టి.భూపతి రావు, మండల అధ్యక్షుడు నక్క వెంకట్రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వంజంగి రమేష్, బొచ్చు పాపారావు, జడ సీతారాం, వి.నిర్మల కిషోర్, యువ నాయకులు హెచ్.లవ కుమార్, పి.ఢిల్లేశ్వర్ రావు, అనుపతిరావు తదితరులున్నారు.

## పుస్తక పఠనం ఎంతో అవసరం

**హిరమండలం, ఆగస్టు 12 (వార్త):** పుస్తక పఠనంతో ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చని మండల గ్రంథాలయాధికారిణి కె.ఎర్రమ్మ సూచించారు. సోమవారం మండల కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ శాస్త్రపిత ఎస్.ఆర్.రంగనాథన్ జయంతోత్సవం పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, పాఠకుడికి అవసరమైన పుస్తకాలు అందజేయటంలో ఎంతో ప్రాముఖ్యత చూపుతుందన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు ఉన్నారు.





### మాదక ద్రవ్యాలతో
## జీవితాలు నాశనం

**హిరమండలం, ఆగస్టు 12 (వార్త):** మాదక ద్రవ్యాలకు బానిసైతే జీవితాలు నాశనమవుతాయని ప్రిన్సిపాల్ పిఈఎస్ఎన్ పట్నాయిక్ సూచించారు. సోమవారం నాష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అలికాం - బత్తిలి ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ, స్థానిక పాతబస్టాండ్ వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడకం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తడంతో పాటు జీవితం నాశనం అవుతాయన్నారు. దేశభవిష్యత్‌ను కుంగదీసే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది ఉన్నారు

## విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ

**గార, ఆగస్టు 12 (వార్త):** అంబర్లవలస పాఠశాలలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413